క్లుప్తంగా

ఆమంచిని కలిసిన గొట్టిపాటి భరత్



ఆమంచితో భరత్

పర్చూరు: నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్‌ను పార్టీ గురజాల నియోజకవర్గ పరిశీలకులు గొట్టిపాటి భరత్ మర్యాద పూర్వకంగా బుధవారం పందిళ్ళపల్లిలో కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

బడుగు వికాసానికి దరఖాస్తు చేసుకోండి

బల్లికురవ: ప్రభుత్వం ఎస్టీ, ఎస్సీలకు బడుగు వికాసం పథకంలో 45 శాతం సబ్సిడీపై అందజేస్తున్న టాటాఏస్, ఆటోలకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని ఏపీఎం బాచిన సురేంద్రబాబు బుధవారం తెలిపారు. మండలానికి 25 యూనిట్లు మంజూరైనట్లు చెప్పారు.

కోడిపందేలు నిర్వహిస్తే చర్యలు

కారంచేడు: సంక్రాంతిని ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఎస్ఐ ఎం. అనిత తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడుతూ పేకాట, కోడిపందేలు, జూదం వంటివి నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. నిబంధనల మేరకు ఆటల పోటీలు నిర్వహించుకోవచ్చన్నారు.

ఇంకొల్లు (చినగంజాం): సంక్రాంతి పండగను సంప్రదాయ బద్ధంగా ప్రశాంతమైన వాతావరణలో నిర్వహించుకోవాలని ఇంకొల్లు సీఐ వి. సూర్యనారాయణ కోరారు. బుధవారం మాట్లాడుతూ జూదం, కోడిపందేలు వంటి వాటికి పాల్పడటం చట్టరీత్యా నేరం అని తెలియజేశారు. ఎస్పీ వకుల్ జిందాల్, చీరాల డీఎస్పీ పి. శ్రీకాంత్ ఆదేశాల మేరకు ప్రతి స్టేషన్ పరిధిలో బీట్స్ వేశామని, 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉందన్నారు.

వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలి

చీరాల టౌన్: వ్యవసాయం చేసే రైతులకు పంటల సాగులో తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలను వ్యవసాయశాఖ సిబ్బంది అందించే సూచనలు పాటిస్తే రైతులకు సాగుఖర్చులు తగ్గుతాయని మండల వ్యవసాయాధికారి ఐ.సుమతి అన్నారు. బుర్లవారిపాలెంలో బుధవారం భూములను పరిశీలించి రైతులకు పలు సూచనలు అందించారు. వ్యవసాయశాఖ సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి తలుపులు వితరణ



తలుపులు సమకూర్చుతున్న దాత సత్యనారాయణ

చినగంజాం: స్థానిక గ్రంథాలయంలో దాత విజయవాడ విశ్రాంత కార్పొరేషన్ బ్యాంక్ మేనేజర్ కొత్త సత్యనారాయణ గదికి తలుపులు సమకూర్చారు. సుమారు రూ. 6 వేలు కలిగిన లోపల గది తలుపులు గ్రంథాలయానికి ఆయన సమకూర్చారు. బుధవారం గ్రంథపాలకుడు అశహరి మోహన లక్ష్మీనరసింహాచార్యులకు వాటిని అప్పగించారు.

వైఎస్సార్ హెల్త్ క్లినిక్ ప్రారంభం

బల్లికురవ: ప్రభుత్వం గ్రామాల్లోనే బాలింతలు, గర్భిణులు, కిశోర బాలికలు, చిన్నారులకు వృద్ధులకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను సద్వినియోగ పరుచుకోవాలి గుంటుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి రమీజ్ అహమ్మద్ కోరారు. బుధవారం చెన్నుపల్లి కూడలిలో క్లినిక్‌ను సర్పంచ్ ఏల్చూరి శివపార్వతి హరిబాబు, ఎంపీటీసీ తంగిరాల రాహేలు ప్రారంభించారు.

అభివృద్ధిలో నంబర్-1



మేదరమెట్ల తమ్మవరం రోడ్డులో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ వైద్యశాల



ప్రారంభానికి తుదిమెరుగులు దిద్దకుంటున్న టీటీడీ కల్యాణ పండపం

- మేదరమెట్లలో పది కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు
- టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి చొరవతో మారిన వాతావరణం
- రోడ్లు, తాగునీటి సమస్యల పరిష్కారం కోసం చర్యలు

మేదరమెట్ల: గ్రామంపై ఉన్న మక్కువతో తనకు అవకాశం వచ్చినప్పుడల్లా గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు టీటీడీ చెర్మన్ వైవీ సుబ్బారెడ్డి చొరవ తీసుకుంటున్నారు. దీనిలో భాగంగా రూ. 10 కోట్లతో గ్రామంలో పలు అభివృద్ధి పనులు పూర్తి చేసుకొని ప్రారంభాలకు సిద్ధంగా ఉన్నాయి. వైఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ, తన సొంత ఖర్చుతో వైద్యశాలను ఏర్పాటు చేశారు. నేడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచి గ్రామాన్ని ఏవిధంగా అభివృద్ధి పరచాలనే దృక్పథంతో వైవీ, టీటీడీ కల్యాణ మండపాన్ని ఏర్పాటు చేశారు. మేదరమెట్ల, జాతీయరహదారి పక్కనే ఉండటం వలన తరచూ వాహనాలు ప్రమాదాలకు గురై వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లకుండా సమీపంలోనే మెరుగైన వైద్యసేవలు అందించేందుకు 24 గంటలు రోగులకు అందుబాటులో వైద్యం అందించేందుకు నూతనంగా ఆస్పత్రి భవనం నిర్మించి అందులో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు.

రేపు అభివృద్ధి పనులు ప్రారంభం

రూ.1.73 కోట్లతో ప్రాథమిక వైద్యశాల ప్రాంగణంలో ట్రామా కేర్ సెంటర్, రూ.1.40 కోట్లతో టీటీడీ కల్యాణ మండపం నిర్మాణాలు పూర్తికాగా శుక్రవారం ప్రారంభం కానున్నాయి. కాగా ట్రామా కేర్ సెంటర్‌కు అవసరమైన సామగ్రిని వైవీ తన వ్యక్తిగత నిధులు రూ. 50 లక్షలతో సమకూర్చారు.



మేదరమెట్లలో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్

అలాగే రూ.60 లక్షలతో సెంట్రల్ లైటింగ్ పూర్తి కాగా ఈ మూడింటినీ శుక్రవారం ఆయన చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. జలజీవన్ పథకం ద్వారా ఇంటింటికీ కుళాయిని ఏర్పాటు చేసేందుకు గాను రూ.3.8 కోట్లు, రూ.1.70 కోట్లతో మేదరమెట్ల–దైవాలరావూరు రోడ్డు నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేయనున్నారు.

ప్రజలంతా సహకరిస్తే మరింత అభివృద్ధి

గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు మేము ఎప్పుడైనా సిద్ధంగానే ఉంటాం. గ్రామస్తులంతా సహకారాన్ని అందచగలిగితే జిల్లాలోనే అగ్రగామిగా తీర్చిదిద్దుతాం.

– వైవీ భద్రారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్



అభివృద్ధి చేయడమే లక్ష్యం

గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరచడమే లక్ష్యంగా పనిచేస్తాం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో గ్రామానికి చెందిన టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఆయన సోదరుడు వైవీ భద్రారెడ్డి చొరవతో ఇప్పటికే గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోగలుగుతున్నాం.

– బొనిగల ఎలిశమ్మ, సర్పంచ్





లబ్ధిదారులతో మాట్లాడుతున్న బాచిన కృష్ణ చైతన్య

గడప గడపకు సంక్షేమ ఫలాలు

అద్దంకి: సంక్షేమ ఫలాలను వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందిస్తోందని శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన వృష్ణ చైతన్య అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాలుగో సచివాలయ పరిధిలోని 7వ వార్డులో మొదటి రోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. దర్శి రహదారి మధ్య డివైడర్ సుందరీకరణ పనులు జరుగుతున్నాయని, త్వరలో అందులో మొక్కలు నాటిస్తామన్నారు. త్వరలో ఎన్నెస్పీ కాలువ కట్ట ప్రాంతంలోనూ సుందరమైన రహదారి నిర్మాణం జరుగుతుందన్నారు. మునిసిపల్ చైర్మన్ లక్కెనబోయిన ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్ దేశు పద్మేశ్, పార్టీ పట్టణ నాయకుడు కాకాని రాధాకృష్ణమూర్తి, ఔట్ సోర్సింగ్ డైరెక్టర్ భువనేశ్వరి, వలంటీర్లు, అధికారులు, స్థానిక నాయకులు, వార్డు ఇన్‌చార్జులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఉగాది నుంచి ఫ్యామిలీ డాక్టర్

- మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రగతి నివేదికలు



మాట్లాడుతున్న జెడ్పీటీసీ వెంకటరత్నం

అద్దంకి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ పథకాన్ని ఉగాది నుంచి ప్రారంభించనున్నట్లు మోదేపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ జయచంద్రరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అవిశన జ్యోతి అధ్యక్షతన మండ పరిషత్ సర్వ సభ్య సమావేశాన్ని బుధవారం ఎంపీడీవో ప్రద్యుమ్న కుమార్ నిర్వహించారు. వివిధ పథకాల వివరాలను ఆయా శాఖల అధికారులు వివరించారు. జెడ్పీటీసీ వెంకటరత్నం మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో శ్మశాన వాటికలు లేవని, దానికి సంబంధించి నివేదక అందజేస్తే జిల్లా పరిషత్ సమావేశంలో చర్చిస్తామని చెప్పారు. డాక్టర్ జయచంద్రరావు మాట్లాడుతూ రక్తహీనత నివారించడంపై కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాలల్లో పరీక్షలు చేస్తున్నామని చెప్పారు. వ్యవసాయ శాఖ అధికారి కొర్రపాటి వెంకట కృష్ణ మాట్లాడుతూ ఈకేవైసీ చేయించుకుంటే రైతు భరోసా వస్తుందన్నారు. ధర్మవరం, కలవకూరు, మోదుపల్లి, శంఖవరప్పాడు గ్రామాల్లోని కేంద్రాల్లో త్వరలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు చెప్పారు. మండలంలో 31 పనులు మంజూరయ్యాయని, ఆరు పనులు జరుగుతున్నాయని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వసుధ వెల్లడించారు. చక్రాయపాలెం గ్రామ సర్పంచ్ భవనాశి చెరువులో పూడిక ఉందని, తీయించాలని మైనర్ ఇరిగేషన్ ఏఈని అడుగ్గా , ఎన్ఆర్ఈజీఎస్‌లో పెడితే ఎస్‌టీసీ ఇస్తామని చెప్పారు. వెటర్నరీ అసిస్టెంట్ విష్ణువర్ధన్ మాట్లాడుతూ పశువులకు వ్యాధులు రాకుండా ముందస్తు వ్యాక్సినేషన్ చేయడం జరిగిందని చెప్పారు. ఐసీడీఎస్ సీడీపీవో కృష్ణకుమారి, మండల విద్యాశాఖ, ఏఎస్‌డబ్ల్యూవో, ఏపీవో, హౌసింగ్, పంచాయతీరాజ్, ఏపీఎం గాయత్రి తమ శాఖల ప్రగతి నివేదికను వివరించారు. ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పంచాయతీ సెక్రటరీలు, హాజరయ్యారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు



మహిళకు సంక్షేమ క్యాలెండర్ అందిస్తున్న వెంకటేష్

వేటపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అర్హత కలిగిన ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. అక్కాయిపాలెం పంచాయతీ పరిధిలోని రామాపురం మత్స్యకార సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎటు వంటి సమస్యలున్నా తమను నేరుగా కలిసి చెప్పవచ్చని సూచించారు. ఎంపీడీఓ శర్మ, ఏపీఎం శ్రీనివాసరావు, ఆర్‌బీకే చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, ఆవుల వెంకటేష్, జంగిలి రాముడు, దొనంపూడి తిమోతి, పల్లం సురేష్, కర్ర వెంకటేశ్వర్లు, కనగంటి బుజ్జమ్మ, గవిని శ్రీనివాసరావు, ఆర్‌బీకే చైర్మన్ కావూరి రమణారెడ్డి, కీర్తి వెంకట్రావు, మహిమూద్, యాతం మేరీబాబు, బండ్ల కళ్ల నరేష్, కట్ట గంగయ్య, పులి వెంకటేశ్వర్లు, బక్కా శివప్రసాద్‌రెడ్డి, ఎరిసిపిల్లి రమణ, మచ్చా సువార్త, అక్కల శ్రీనివాసరెడ్డి, గద్దం శ్రీను, ధనుంజయ, అంకలరెడ్డి, చావలి వాసుదేవ్, బొడ్డు సుబ్బారావు, యాతం క్రాంతి, షేక్ మస్తాన్, వాసిమల్ల బ్రదర్స్, కత్తుల దుర్గారావు కార్యకర్తలు పాల్గొన్నారు.

జెడ్పీటీసీ కుటుంబ సభ్యులకు పరామర్శ



పర్చూరు జెడ్పీటీసీ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న గొట్టిపాటి భరత్

పర్చూరు: జెడ్పీటీసీ సభ్యురాలు కొల్లా గంగాభవాని ఇటీవల మృతి చెందగా బుధవారం నాగులపాలెంలోని స్వగృహంలో దశదిన కర్మ కార్యక్రమం జరిగింది. మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ రావి రామనాథం బాబు, గురజాల నియోజకవర్గ పరిశీలకులు గొట్టిపాటి భరత్ లు జెడ్పీటీసీ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మాజీ జెడ్పీటీసీ కొల్లా సుభాష్‌బాబు, తోకల కృష్ణమోహన్, యద్దనపూడి హరిప్రసాద్ పాల్గొన్నారు.

ఆరాధనోత్సవాలు ప్రారంభం



పంచరత్న సేవ చేస్తున్న విద్యార్థులు

చీరాల అర్బన్: సంగీత సద్గురు త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలను బుధవారం ప్రారంభించారు. చైతన్య భారతి ఆధ్వర్యంలో ముంతావారి సెంటర్‌లోని ఎస్‌వీఎస్అండ్ఎస్‌జేఆర్ కళ్యాణ మండపం మేడపై ఐదు రోజులు పాటు నిర్వహించనున్నారు. బుధవారం ఉదయం త్యాగరాజస్వామి చిత్రపటాన్ని పట్టణంలో ఊరేగించారు. వాణీ కళానికేతన్ విద్యార్థులు పంచరత్న సేవను నిర్వహించారు. చైతన్యభారతి అధ్యక్షులు డాక్టర్ పోలవరపు వెంకటేశ్వర ప్రసాద్, చీరాల ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ పి.రవికుమార్, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ రమణమ్మ, ధర్మవరపు వేంకటరమణ హాజరయ్యారు.

అలరించిన కోలాట ప్రదర్శన

ఇంకొల్లు (చినగంజాం): ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు ఎస్ఆర్ అండ్ వీఎస్ఆర్ గరల్స్ హైస్కూల్ గ్రౌండ్స్‌లో బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఇంకొల్లు శ్రీ గౌతమి హైస్కూల్ విద్యార్థుల కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది. ఎన్టీఆర్ చిత్రల్లోని పాటలకు నృత్య ప్రదర్శన చేశారు. చందు డాన్స్ అకాడమీ ఒంగోలు వారిచే శ్రీనివాస కళ్యాణం సంగీత నృత్య రూపకం అలరించింది.

ఘనంగా లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి

అద్దంకి రూరల్: రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో బుధవారం క్లబ్ సెక్రటరీ చిన్ని మురళీ కృష్ణ ఆఫీస్‌లో మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శాస్త్రి, దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసరావు, కార్యదర్శి చిన్ని మురళీకృష్ణ, కోశాధికారి తమ్మన శ్రీనివాసరావు, ఉబ్బా దేవపాలన, అద్దంకి లెవీ ప్రసాద్, మలాది శ్రీనివాసరావు, షేక్ మహమ్మద్ రఫీ, చప్పిడి వీరయ్య, కొల్లిపర నాగయ్య, పువ్వాడ రామకోటేశ్వరరావు, పసుపులేటి అంజనేయులు పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ

అద్దంకి రూరల్: రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుముడి విక్టర్ ప్రసాద్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. అద్దంకిలోని బధిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు బిస్కెట్‌లు, శింగరకొండలోని రెండు వృద్ధాశ్రమాల్లో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు జ్యోతి రమేష్ బాబు, కోశాధికారి చెన్నుపల్లి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు కొమ్మాలపాటి బుజ్జి, సయ్యద్ కాసిం, ఖాసిం వలి తదితరులు పాల్గొన్నారు.

రికవరీలు వేగవంతం చేయాలి

చీరాల టౌన్: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అందిస్తున్న వైఎస్సార్ క్రాంతి పథం ద్వారా ఇస్తున్న రుణాలను పొదుపు మహిళలు సక్రమంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని ఏపీఎం బి.సుబ్బారావు సూచించారు. బుర్లవారి పాలెంలోని స్త్రీశక్తి భవనంలో బుధవారం వీవోఏలతో సమావేశాన్ని నిర్వహించారు. ఏపీఎం మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ప్రత్యేక పథకాలను రూపొందించిందన్నారు. 15 పంచాయతీల్లో వైఎస్సార్ ఆసరా పథకానికి నాలుగు విడతలుగా పొదుపు మహిళలకు ప్రభుత్వం రూ.54 కోట్లు కేటాయించారన్నారు. సామాజిక పెట్టుబడి నిధి రికవరీలు రూ.45లక్షలు ఉండగా రూ.37లక్షలు వసూళ్లు చేశారని, మిగిలిన రికవరీలు త్వరగా చేయాలన్నారు. సీసీ, సీవీలు, పొదుపు సంఘాల లీడర్లు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ

వేటపాలెం: దేశాయిపేట పంచాయతీ నీలకంఠాపురంలో గల అనాథ వృద్ధ శరణాలయంలో పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు బుధవారం పంపిణీ చేశారు. శాశ్వత కన్వీనర్ విశ్రాంత ప్రిన్సిపాల్ సత్రం మల్లేశ్వరరావు మాట్లాడుతూ ఆనాథ శరణాలయానికి దాతల ద్వారా సమకూరిన దుప్పట్లతో శరణాలయంలో ఉన్న వారికి సరిపోగా మిగిలిన దుప్పట్లను పాశుద్ధ్య కార్మికులకు అందించినట్లు తెలిపారు. ఆనాథలకు శరణాలయంలో ఆశ్రమం కల్పించడం తమ బాధ్యతన్నారు. మాజీ సర్పంచ్ లేళ్ల శ్రీధర్, కార్యదర్శ శ్రీనివాసరావు, కమిటీ అధ్యక్షులు విశ్వేశ్వరరావు, ఈఓఆర్‌డీ శ్రీనివాసరావు పాల్గొన్నారు .

ఎక్కువ కేసుల పరిష్కారానికి కృషి చేయాలి



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి

అద్దంకి రూరల్: లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారానికి కృషి చేయాలని సీనియర్ సివిల్ జడ్జి బి. బాబూనాయక్ అన్నారు. బుధవారం స్థానిక కోర్టు ఆవరణలో లోక్‌దాలత్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. హరిబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్‌జడ్జి మాట్లాడుతూ కక్షి దారులకు అవగాహన కల్పించి రాజీ చేయాలని సూచించారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి యం. బుజ్జప్ప, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. శ్రావణి ప్రియ దర్శిని, న్యాయవాదులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి

యద్దనపూడి: క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి గ్రామాల్లోని కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ నాయకులు నాయకులు తీర్మానించుకున్నారు. బుధవారం చింతపల్లిపాడులో మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీ పర్చూరు మండలంలోని నూతలపాడులో నిర్మిస్తున్న టీటీడీ కల్యాణ మండప శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతున్న టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి, నియోజక వర్గ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు స్వీకరించిన తరువాత తొలిసారిగా నియోజక వర్గానికి ఆమంచి కృష్ణమోహన్‌కు ఘనంగా స్వాగతం పలకాలన్నారు. జెడ్పీటీసీ చుండి లక్ష్మీనారాయణమ్మ, పార్టీ సీనియర్ నాయకులు గోరంట్ల సాంబయ్య, మువ్వల రాంబాబు, దొడ్డా బ్రహ్మానందం హాజరయ్యారు.

గొర్రెల మందపైకి దూసుకెళ్లిన కారు

సంతమాగులూరు (అద్దంకి రూరల్): గొర్రెల మంద పైకి కారు దూసుకెళ్లి ఘటన బుధవారం ఏల్చూరు సమీపంలో చోటు చేసుకుంది. గొర్రెల కాపరి మందను రోడ్డు దాటిస్తుండగా కారు అదుపుతప్పి దూసుకురావటంతో ఒక గొర్రె మృతి చెందింది.

ఆధునిక యంత్రాలతో సాగు తేలిక



రైతులకు డ్రోన్ గురించి వివరిస్తున్న ఏవో వెంకట కృష్ణ

అద్దంకి: వ్యవసాయంలో ఆధునిక యంత్రాలను వాడటం ద్వారా సాగు వ్యయం తగ్గించుకుని అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకట కృష్ణ అన్నారు. బుధవారం బొమ్మనంపాడులో డ్రోన్‌తో పురుగు మందుల పిచికారీపై రైతులకు అవగాహన కల్పించారు. ఏవో మాట్లాడుతూ తక్కువ నీరు, తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో పంటలకు పురుగు మందులను డ్రోన్ సాయంతో పిచికారీ చేయవచ్చన్నారు. చల్లిన మందు పంటకు పూర్తిగా పడుతుందని చెప్పారు.

ముందస్తు సంక్రాంతి సంబరాలు



శ్రీగౌతమి స్కూల్‌లో హరిదాసు వేషధారణ..



సంప్రదాయం ఉట్టిపడేలా బాలికల వేషధారణలు



కారంచేడు: ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న విద్యార్థులు



వేటపాలెం: గ్రామాల్లో ప్రచారం



కారంచేడుభోగి మంటల దృశ్యం

కొడవలివారిపాలె (కారంచేడు): గత రెండేళ్లు కోవిడ్ నిబంధలనతో చప్పగా సాగిన సంక్రాంతి సంబరాలు ఈ ఏడాది ఘనంగా జరగనున్నాయి. బుధవారం పాఠశాల ప్రాంగణంలో ప్రధానోపాధ్యాయుడు సీహెచ్ చెంచుపున్నయ్య అధ్యక్షతన సభ నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకలకు వచ్చారు. వ్యాస రచన, ఆటలు, పాటలు, చిత్రలేఖనం, ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఫ్యాషన్ షోలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. ముందస్తు భోగి మంటలు వేసి తమ సంతోషం పంచుకున్నారు.

వేటపాలెం: సముద్రతీర మత్స్యకార గ్రామాల్లో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచార నిర్వాహకులు ఉత్తరాయణం, భోగి, సంక్రాంతి పండుల విశిష్టత తెలియజేస్తూ బుధవారం ప్రచారం నిర్వహించారు. త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి జ్ఞాన వేదిక కమిటీ అధ్యక్షుడు టి. ఏడుకొండలు మాట్లాడుతూ సంక్రాంతి అంటే గుణాలపై తిరుగుబాబు అన్నారు. ఉత్తరాయణంలో మోక్షం పొందే అవకాశం ఉంది కనుక మనషులకు అసలైన పెద్ద పండుగ సంక్రాంతి అని తెలిపారు. ప్రచార కమిటీ సభ్యులు చెన్నకేశవులు, శివశంకర్, తిరుమపతయ్య, సాయినాథ, గోపి, కృష్ణారెడ్డి, రాజేశ్వరి, లక్ష్మి పాల్గొన్నారు.

చీరాల అర్బన్: స్థానిక గౌతమి టెక్నో స్కూల్లో సంక్రాంతి సంబరాలను ఘనంగా జరిగాయి. భోగి ముగ్గులు, హరిదాసుల వేషధారణలు అలరించాయి. శ్రీగౌతమి స్కూల్‌లో డైరెక్టర్ ముట్టే చినవెంకటేశ్వర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు. పేరాల ఆంధ్రరత్న మున్సిపల్ హైస్కూల్‌లో గాలిపటాలు ఎగురవేయడంర, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అలానే రాఘవేంద్ర స్కూల్‌లో నిర్వహించారు.

బల్లికురవ: ప్రభుత్వ పాఠశాలలకు బుధవారం సాయంత్రం సంక్రాంతి సెలవులు ప్రకటించటంతో విద్యార్థులచే ముందస్తు సంక్రాంతి వేడుకలు చేపట్టారు. బల్లికురవ హెచ్ఈ, కొండాయపాలెం చెన్నుపల్లి, మల్లాయపాలెం, కొప్పరపాలెం, వెలమవారిపాలెం, వైదన, సూరేపల్లి, ముక్తేశ్వరం, గుంటుపల్లిలో సంక్రాంతి పండుగ విశిష్టతను తెలియజేశారు. వివిధ రకాల పోటీలు జరిగాయి.